




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 26 జులై 2025 - పేజీలు 8



# WE LEAD, OTHERS FOLLOW

WITH TOP SPOT IN **MNC JOB PLACEMENTS**

**689*** PLACEMENTS OFFERS 2024-2025 (ONGOING)

HIGHEST PACKAGE **13.0** LPA

**65*** COMPANIES VISITED



OUR PRESTIGIOUS ACCREDITATIONS & AFFILIATIONS

nirf-Innovation

INSTITUTION'S INNOVATION COUNCIL

MHRD

PMKVY

AAA Rating by CAREERS360

Google Cloud

wipro TalentNext

## PROUD PLACEMENTS WITH

HCL 77 | Infosys 57 | cognizant 58 | TATA STRIVE 70

CADSYS 54 | Deloitte. | amazon | movate | WinWire

IBM | divami | iOPEX | tcs TATA CONSULTANCY SERVICES | accenture | and more..

## KITS COURSES

B.Tech: CSE | CSE (AI&ML) | CSE (DS) | IT | ECE | EEE

M.Tech: CSE (AI&ML) | CSE (DS) | ECE (VLSI)

## KITS AKSHAR COURSES

B.Tech: CSE | CSE (AI & ML) | CSE (DS) | ECE | IT

M.Tech: CSE | ECE (VLSI) | MCA

## OUR WORLD-CLASS INFRASTRUCTURE

- Expansive, Wi-Fi enabled campuses
- Advanced labs & state-of-the-art computer centers
- Fully air-conditioned internet zones
- Digitized, well-stocked libraries
- Strategic MoUs for Training, Development & Top Placements
- Smart classrooms ✓ Expert, experienced faculty
- Strong support for extracurriculars & sports
- Comfortable hostels for boys and girls
- Safe, efficient transport connectivity
- All essential amenities within campus

UGC **AUTONOMOUS** STATUS

PRESTIGIOUS **NBA** ACCREDITATION

GRADE **'A'** ACCREDITATION BY **NAAC**

PERMANENT **AFFILIATION** WITH JNTUK, KAKINADA

APPROVAL FROM **AICTE,** NEW DELHI

GreenFMCAdvertising.com

## KITS EDUCATIONAL INSTITUTIONS

EAPCET CODE KITS | PGCET CODE KITS1

For Details: 99517 13366, 99089 78444

EAPCET CODE KITG | PGCET CODE KITG1

KITS **KKR & KSR** Institute of Technology and Sciences AUTONOMOUS

Vinjanampadu, Vatticherukuru(M), Guntur.
Ph: 0863-22 866 66 / 77
www.kitsguntur.ac.in
/kitsguntur

KITS AKSHAR INSTITUTE OF TECHNOLOGY AUTONOMOUS (Formerly Guntur Engineering College)

NH-16, Opp. Katuri Medical College, Yanamadala, Guntur.
Ph: 0863-22 888 86 / 87
www.kitsakshar.ac.in
/kitsakshar

DISCIPLINE – QUALITY EDUCATION – SKILL DEVELOPMENT – QUALITY PLACEMENT

# రైతు పొలాలను సందర్శించిన క్షేత్రస్థాయి సిబ్బంది







**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** తెనాలి వ్యవసాయ సబ్ డివిజన్‌లో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాల శిక్షణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ సిబ్బందికి ఎరుకలపూడి, పెదపాలెం అత్తోట గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు పొలాలను క్షేత్రస్థాయి సిబ్బంది శుక్రవారం సందర్శించారు . వ్యవసాయం చేస్తూ లాభసాటిక అధిక దిగుబడి మరియు సుస్థిర సేద్యం అవలంబిస్తున్న రైతు పొలాలకు క్షేత్రస్థాయి సిబ్బందిని తీసుకుని వెళ్లి ప్రత్యక్షంగా దేశీయ ఆవులు ఆధారంగా, సహజంగా వ్యవసాయ ఉత్పత్తుల తయారీ మరియు స్వయంగా సేంద్రియ ఉత్పత్తులు మార్కెటింగ్ చేసే విధానాలను తెలియజేశారు. క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమంలో డెమో పద్ధతుల్లో బీజామృతము ,ఘన



మరియు ద్రవ జీవామృతం ,నీమాస్త్రం చెడపేడలను నివారించే వివిధ కషాయాల తయారీ మరియు వాడే విధానాలపై శిక్షణ ఇచ్చారు. 30 రకాల బహుళ జాతి పంటలు ఒకేసారి వైవిధ్యంగా సాగు చేసే భూమిపై ఆచ్ఛాధన లాగా ఉండే పీఎండీఎస్ పద్ధతిని తెలియజేస్తూ పెదపాలెం గ్రామంలోని ఆదర్శ రైతు పెదపాలెం గ్రామ. సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ రైతు క్షేత్రాన్ని సందర్శించారు ఈ కార్యక్రమంలో ఏడిఏ కే రాజకుమారి ,దుగ్గి రాల మండల వ్యవసాయ అధికారి ఆర్ . విజయబాబు ,ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది ,రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం, కల్తీసారా ప్రాణాంతకం - అప్రమత్తత తప్పనిసరి




**ఈపూరు మేజర్ న్యూస్ :** ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వున్న ప్రభుత్వలైసెన్స్ కలిగిన మద్యం దుకాణాలలో మద్యం కొనుగోలు చేయడం ద్వారా కల్తీ, నకిలీ మద్యం కు దూరంగా ఉండవచ్చు. అపరిచితులు వద్ద మద్యం కొనుగోలు చేయడం నేరం, అలాంటి మద్యం, లూజుగా దొరికే మద్యం వినియోగించడం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం ప్రాణాంతకం. ప్రభుత్వం నిర్ణయించిన మద్యం ధరలకంటే తక్కువకు మద్యంను ఎవరైనా ఇస్తామంటే అది నకిలీ మద్యంగా అనుమానించి ప్రొహిబిషన్ , ఎక్సైజ్ వారికి , పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలి. గుంటూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ డాక్టర్. కె. శ్రీనివాసరావు, గుంటూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎం. రవికుమార్ రెడ్డి , పల్నాడు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ కె. మణికంఠ ఆదేశాలు ప్రకారం ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని బొల్లాపల్లి, ఈపూరు, రొంపిచర్ల మండలాలలోని గ్రామాలలో అనుమానిత ప్రాంతాలలో రెగ్యులర్ రైడ్స్, ఆకస్మిక రైడ్స్ ఇతర వింగ్స్ తో కలిసి జాయింట్ రైడ్స్ చేయడం ద్వారా నిరంతరం నిఘా ఉంచడం జరుగుతుంది. గ్రామాలలో కల్తీ మద్యం, నకిలీ మద్యం, కల్తీ కల్లు, నాటు సారాయి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈపూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈపూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటు సారాయి, కల్తీ మద్యం, నకిలీ మద్యం, గంజాయి తదితర మాదకద్రవ్యాలు కల్తీ కల్లు గురించి ఎలాంటి సమాచారం వున్నా తమకు తెలుపవలసిందిగా, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అలాగే మద్యం వినియోగదారులు మద్యం కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండి కొనుగోలు చేసిన మద్యం పట్ల ఎలాంటి సందేహం వున్నా, అనుమానం కలిగినా వెంటనే తమకు తెలియచేయాలని తెలిపారు. మద్యం దుకాణాలు వద్ద ఉంచిన క్యూ. ఆర్. సర్వే ద్వారా మద్యం కొనుగోలుదారులు తమ అభిప్రాయం తెలపొచ్చని, మద్యం దుకాణాల మీద పర్యవేక్షణ కోసం "ఎక్సైజ్ ఐ" యాప్ ద్వారా సిబ్బంది కి విధులు కేటాయించడం జరుగుతుందని, అదేవిధంగా బహిరంగ ప్రదేశాలులో మద్యపానం చేయడం చట్ట రీత్యా నేరము అని, చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని తెలిపారు.

# సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి




**రెంటచింతల మేజర్ న్యూస్ :** మాచర్ల ఆగస్టు 7,8 తేదీలలో నరసరావుపేటలో జరగనున్న పల్నాడు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక కొమెరా వీరాస్వామి భవన్‌లో శుక్రవారం మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పాటుపడాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసేలా ఉన్నాయన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడే ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ ఆధ్వర్యాన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఎన్నో కార్మిక చట్టాలు సాధించుకోవడం జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు తొత్తుగా మారిందన్నారు. కొత్త పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను ఎరగావేసి లక్షల కోట్ల రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటున్నాయన్నారు. సుభిక్ష పాలన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాతోనే సాధ్యమన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సహ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న మహాసభలకు కార్మికులు, అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెంటచింతల, మాచర్ల మండల కార్యదర్శులు కేతావత్ రంగనాయకులు, మిద్దెపోగు బాబురావు, బ్రహ్మాచారి, బత్తిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కంపోస్ట్ యార్డ్‌లో వ్యర్థాలను జిందాల్‌కు తరలించాలి

**– కమిషనర్ ఆదేశం**



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ కంపోస్ట్ యార్డ్ లో వ్యర్ధాలను ఎప్పటికప్పుడు జిందాల్ కి తరలించాలని, వాహనాల ట్రిప్ లు, చెత్త బరువును వేయింగ్ మిషన్ ద్వారా చెక్ చేసి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏటుకూరు రోడ్‌లోని కంపోస్ట్ యార్డ్‌ని, బుడంపాడులో పలు అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వార్డ్‌ల వారీగా సేకరించే వ్యర్ధాలు అధిక శాతం ఏటుకూరు రోడ్ కంపోస్ట్ యార్డ్ కి వస్తుందని, యార్డ్ కి వచ్చే ప్రతి వాహనం ట్రిప్‌లు, తెచ్చే చెత్త బరువుని రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. యార్డ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వ్యర్ధాలను జిందాల్ కి తరలించాలన్నారు. యార్డ్ ప్రాంగణంలో మరమత్తుకు గురైన ఉన్న వుడ్ చిప్పింగ్ యంత్రానికి మరమత్తులు చేయించాలని, వర్మి కంపోస్ట్ బెడ్స్ పెంపుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏఈని ఆదేశించారు. అనంతరం బుడంపాడులో నూతనంగా నిర్మాణం చేసిన సిసి రోడ్లు, డ్రైన్లను పరిశీలించి, పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని, పనుల్లో నాణ్యత లేకుంటే తొలుత కార్యదర్శే భాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. శివారు ప్రాంతాల్లో తొలుత డ్రైన్ల నిర్మాణం చేసిన అనంతరమే రోడ్ల నిర్మాణం చేయాలన్నారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ సతీష్, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుంటూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాం

**– మేయర్, కమిషనర్ వెల్లడి**

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరాన్ని రానున్న అతి తక్కువ కాలంలోనే అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సుందర, స్వచ్ఛ నగరంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సంయుక్త భాగస్వామ్యంతో తీర్చిదిద్దుతామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో కమిషనర్ పులి శ్రీనివాసులు, అధికారులతో కలిసి నగరంలో చేపడుతున్న, చేపట్టనున్న అభివృద్ధి పనులు, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికలు, మిషన్ గ్రీన్ గుంటూరు, రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయ నిషేదం, వ్యర్ధాల విభజన తదితర అంశాలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తను మేయర్ గా ఎన్నికై శుక్రవారానికి 97 రోజులు అయిందని, ఈ కాలంలోనే నగర కమిషనర్ నేతృత్వంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో వార్డ్ ల వారీగా రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, పార్క్ ల అభివృద్ధికి కృషి చేశామన్నారు. షుమారు 2 వేల మందికి పైగా సభ్యులు ఉన్న ఎన్టీఆర్ మునిసిపల్ స్టేడియం పాలకవర్గం లేకుండా దశాబ్ద కాలం గడిచిందని, కనుక పాలకవర్గం ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ కూడా జారీ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో భాగంగా ఈనెల 29న ఎలక్షన్ నోటీసుని ప్రకటిస్తామన్నారు. ఆగస్ట్ 18న ఎన్నిక జరుగుతుందని, ఓటర్ల అందరూ ఓటింగ్ లో పాల్గొని సమర్ధవంతమైన పాలకవర్గాన్ని ఎన్నుకోవాలన్నారు. నల్లపాడులోని ఇరిగేషన్ స్థలం జిఎంసికి కేటాయించాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ కోరగా, ప్రభుత్వం ఆమోదించిందన్నారు. సదరు స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో వాకింగ్ ట్రాక్, పార్క్, పిల్లల ఆటల కేంద్రం, ఫుడ్ కోర్ట్ లను ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే నగరంలో శివారు ప్రాంతాలకు కూడా త్రాగునీటి సరఫరా జరుగుతుందని, ఇటీవల ఆ విభాగ కార్మికులకు ప్రభుత్వం జీతాలు పెంచిందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. శంకర్ విలాస్ ఆర్ఓబి పనులను వేగంగా చేపట్టాలన్నకేంద్ర మంత్రి సూచనల మేరకు పనుల వలన నగరంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ రోడ్ల అభివృద్ధి, ఆక్రమణల తొలగింపు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే నల్లచెరువు రోడ్లో ఆక్రమణల తొలగింపు జరుగుతుందని, త్వరలో లక్ష్మీపురం రోడ్, జిటి రోడ్ కూడా చేపడతామని పేర్కొన్నారు. నగరంలో ఉన్న ప్రతి ప్రకటనల హోర్డింగ్ ఫీజులు చెల్లించాలని, అనధికార హోర్డింగ్ లను తొలగిస్తామన్నారు.



కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల సహకారం, ప్రజా ప్రతినిధుల సూచనలు, కార్మికులు, అధికారుల కృషితో గుంటూరు నగరం జాతీయ స్థాయిలో సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ సరసన నిలిచిందన్నారు. రానున్న కాలంలో ఆ స్థాయిని నిలబెట్టుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఈ సీజన్ లో దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రతిబింబించేలా ప్రజలు, విద్యార్థులు, స్టేక్ హోల్డర్స్ లోగో తయారు చేసి, ఆగస్ట్ 15నాటికి సాఫ్ట్ కాపి అందిస్తే, వాటిలో ఉత్తమ డిజైన్ కు నగదు ప్రోత్సాహక బహుమతి అందిస్తామన్నారు. ఆగస్ట్ 1 నుండి ప్రతి ఇళు, కమర్షియల్ సంస్థలు తప్పనిసరిగా వ్యర్ధాలను తడిపొడిగా వేరు చేసి మాత్రమే ఇవ్వాలని, లేకుంటే ప్రజారోగ్య కార్మికులు తీసుకోరని తెలిపారు. వారం రోజులపాటు వ్యర్ధాల విభజనపై ప్రజలకు కార్మికులు, కార్యదర్శుల ద్వారా అవగాహన కల్గిస్తామన్నారు. అలాగే ఆగస్ట్ 1వతేదీ నుండే నగర పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేదం అమలు చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి నగరం ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా నిలిచేలా కృషి చేస్తామన్నారు. ప్లాస్టిక్ నిషేదం అమలు, ఉల్లంఘన చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాడానికి నగరపాలక సంస్థ పరిధిలో 25 మందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న మొదటి పది శాతం మంది (మార్గదర్శులు) అట్టడుగున ఉన్న 20 శాతం (బంగారు) కుటుంబాలను దత్తత తీసుకొని సహకారం అందించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, దాతలు, ప్రజలు బాగస్వామ్యం (పీ4) కార్యక్రమాన్ని ప్రారంభించారని మార్గదర్శులు రిజిస్టేషన్ చేసుకోవాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాశీర్వాదం తోడుగా ప్రగతి పథం

- జోరువానలో 55వ డివిజన్ లో సుపరిపాలన-తొలి అడుగు
- ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే నసీర్
- సువర్ణపాలన అందిస్తున్నామని వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రతి మాటా నిలబెట్టుకుంటున్నామని, ప్రజాశీర్వాదమే ప్రభుత్వ బలమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన- తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలో 55వ డివిజన్ లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. జోరువానలోనూ ఎమ్మెల్యే నసీర్ ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ డివిజన్ లో గతంలో కనీసం సౌకర్యాలు కూడా ఉండేవి కాదని, విద్యుత్, మంచినీటి అవసరాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ఏడాది కాలంలో మంచినీటి సరఫరా, విద్యుత్, రోడ్ల వంటి సమస్యలకు పరిష్కారం చూపించామని చెప్పారు. తొలుత ప్రజలంతా చిరునవ్వులతో ఎమ్మెల్యే నసీర్ ను ఆశీర్వదిస్తూ సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం వెంట నడిచారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎలాంటి ప్రణాళికలు చేయాలో చెప్పండంటూ ఎమ్మెల్యే నసీర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే అన్ని వార్డుల్లో ప్రగతి బాటలు పరిచామని తెలిపారు. బంగారు కుటుంబాలను గుర్తించి వారి జీవన ప్రమాణాలు పెంచే విధంగా కృషి చేయనున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో సువర్ణపాలన సాగుతోందని, గుంటూరు తూర్పు నియోజకవర్గం రూపురేఖలు మార్చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు తల్లికి వందనం, పింఛన్ల పెంపు వంటి పథకాలతో ప్రజలకు చేరువయ్యామని వివరించారు. రాబోయే రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించబోతున్నామని వెల్లడించారు. నగరంల గతంలో వర్షం పడితే నరకంగా మారేదని, ఇప్పుడు రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు ఊరట కలిగిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజా మాస్టర్, చట్టాపత్తి చిట్టిబాబు, డిప్యూటీ మీద షేక్ సజీలా, కార్పొరేటర్ ముప్పవరపు భారతి, క్లస్టర్ ఇంచార్జ్ గోళ్ల ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు బత్తిని దినేష్, కో క్లస్టర్ ఇంచార్జి కాలే దేవదాస్, వంగర ఏడుకొండలు, రమేష్, లక్ష్మీ, నరేష్, అనిల్, నాయుడు మధు, విజయ్ పాల్, సంతోష్, కిషోర్, వందనం, మహేంద్ర, మహంకాళి నరసింహారావు, గుడిమెట్ల దయారత్నం, ఎర్రగుంట్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గించాలి






## అధికారులకు సూచించిన సీఎం చంచంద్రబాబు
## సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ”కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నాను. ఆ కుటుంబాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్న నేను.. చెప్పడమే కాదు.. ఆచరించి చూపాలని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా. ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రణాళిక రూపొందిస్తాను. ఐయామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద-ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే.. ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ4 అమలుకు ప్రణాళికలు చేపట్టాం. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాం. పేదలకు చేయూతనిచ్చే పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది” అని ముఖ్యమంత్రి చెప్పారు.

నేటి బంగారు కుటుంబాలే... రేపటి మార్గదర్శులు

“పీ4లో భాగంగా బంగారు కుటుంబాలుగా నమోదైన వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇవాళ్టి బంగారు కుటుంబాలు.. రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్నదే నా ఆలోచన. సాయం పొందిన సాయం చేసేందుకు ముందుకు వస్తారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే ఈ కార్యక్రమం శాశత్వంగా ఉండిపోతుంది. చాలా మందికి మంచి ఆలోచనలు ఉంటాయి.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాలున్న వారు పేదరికం కారణంగా వెనుకబడిపోతున్నారు. ఇలాంటి వారికి చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఎన్నో కార్యక్రమాలు చేసిన నాకు.. పీ4 కార్యక్రమం మనస్సుకు చాలా దగ్గరగా ఉంది” అని చంద్రబాబు అన్నారు.

ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్..

“బంగారు కుటుంబాలుగా నమోదైన వారి అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుంది.. వాళ్లు చేయగలిగే పనులేంటీ..? అనే అంశాలపై ఓ పది పాయింట్లతో కూడిన సర్వే చేపడుతున్నాం. వీరి అభివృద్ధికి ఏం చేస్తున్నామనే విషయాన్ని వివరించేందుకు ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికల ద్వారా వారి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. బంగారు కుటుంబాల స్థితిగతులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి.” అని సీఎం అన్నారు.

ఆగస్టు 15 నుంచి పీ4 ఫేజ్-1

“ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి విడత ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నా దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు పని చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి క్షేత్ర స్థాయి ఉద్యోగి వరకు కృషి చేయాలి. బంగారు కుటుంబాలను.. మార్గదర్శులను గుర్తించే విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగ్గా పని చేయాలి. వచ్చే 15 రోజుల్లో దీని కోసం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కసరత్తు చేయాలి. ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి.” అని సీఎం సూచించారు. జూమ్ కాన్ఫరెన్సు ద్వారా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గుంటూరు కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ మినీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డి ఆర్ ఓ ఎన్.ఎస్.కే.ఖాజావలి , సిపిఓ శేషశ్రీ , పీడీ హౌసింగ్ ప్రసాద్ , పీడీ డీఆర్డీఏ టి.వి.విజయలక్ష్మీ , పీడీ మెప్మా విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నివారణకు పక్కా ప్రణాళిక రూపొందించాలి

### పోలీసులు ఆదేశించిన జిల్లా కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో రహదారి ప్రమాదాలు నివారించేందుకు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం సంబంధిత శాఖలు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ రహదారులపై జరుగుతున్న ప్రమాదాల మూల కారణాలు తెలుసుకొని పరిష్కరించేందుకు కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ రూపొందించిన ఐ-ఆర్ఏడీ యాప్‌లో రవాణా, పోలీస్, రహదారులు, వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రమాదాల వివరాలను, తనిఖీ నివేదికలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. దీనిని విశ్లేషించి రహదారులపై ఉన్న బ్లాక్ స్పాట్ లను గుర్తించటంతో పాటు ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. రహదారులపై స్పీడ్ బ్రేకర్లు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్కూల్, హస్పిటల్ జోన్లు, బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై ఖాజా టోల్ గేట్, కొలనుకొండ వద్ద వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ, పంచాయితీరాజ్ రహదారులపై ఉన్న 52 బ్లాక్ స్పాట్ లపై జాయింట్ కమిటీ తనిఖీలో అందించిన సూచన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఐఐటీ మద్రాస్ యూనివర్సిటీ నుంచి వెబ్ ఎక్స్ ద్వారా పాల్గొన్న యూనివర్సిటీ ది సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఫర్ రోడ్ సేఫ్టీ విభాగం ప్రొఫెసర్ సంజీవ శర్మ, ఇతర నిపుణులు ఐఆర్ఏడీ యాప్ లో నమోదు చేసిన వివరాలను డీఆర్ఎస్సీ ట్రాకర్ డాష్ బోర్డు ద్వారా పరిశీలించటానికి, పర్యవేక్షణకు, డేటా సేకరణకు రూపొందించిన ఆన్‌లైన్ విధానం గురించి వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, జిల్లా ఉప రవాణ కమిషనర్ సీతారామిరెడ్డి, జాతీయ రహదారుల పీడీ పార్వతీశం, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మీ, నగరపాలక సంస్థ ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ, ట్రాఫిక్ సీఐలు అశోక్ కుమార్, సింగయ్య, నగరపాలక సంస్థ సిటి ప్లానర్ రాంబాబు పాల్గొన్నారు.

## పైపాటుగా భాస్వరం ఎరువులు వేయొద్దు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** నేలలో భాస్వరం మొక్కల పెరుగుదలకు కావలసిన ముఖ్యమైన పోషక పదార్థమని గుంటూరు వ్యవసాయ అధికారి శుక్రవారం రైతులకు సూచించారు. ఇది నేలలో వివద రూపాలలో లభిస్తుంది. ఇది నేల స్వభావం ,పి. హెచ్ ,ఇతర కారణాలమీద ఆధారపడి మొక్కలకు అందుబాటులో ఉంటుందన్నారు. నేలలో లభ్యమయ్యే భాస్వరం పెరుగుదలకు, పూత, గింజ కట్టటానికి ఉపయోగపడుతుందన్నారు.పైరు దుబ్బు చేయటానికి, మొక్క శాకోపశాఖాలుగా, గుబురుగా పెరుగుటకు భూమిలో గల సేంద్రియ పదార్థాలు బాగా కుల్లటానికి ఉపయోగపడుతుంది, పంతను. త్వరగా పక్వానికినికి తెస్తుంది, కణ విభజనకు పైరు అభివృద్ధి చెందటానికి మొక్క తొందరగా నిలదుక్కుకోవడానికి భాస్వరం దోహదపడుతుంది మొక్కలలో మాంసకృతులు , ఎంజైముల తయారీకి ఉపయోగపడుతుంది. బాస్వరం తగినంతగా ఉంటే నత్రజని ఎక్కువ అయినందు వల్ల పైర్లలో కలిగే దుష్ఫలితాలను కొంతవరకు అరికడుతుంది. ధాన్యజాతుల్లో పైరుకు దృఢత్వం చేకూర్చి పడిపోకుండా చేస్తుంది. పప్పు జాతి పైర్లకు ఎక్కువ భాస్వరం అవసరమవుతుంది. నత్రజని భాస్వరము తగినంత ఉన్నప్పుడు రెండిటిని మొక్క అత్యంత సమర్థవంతంగా ఉపయోగించు కోవటంలో ఒకదానికొకటి తోడ్పడతాయి. స్పష్టమైన ప్రభావం కనిపించి దిగుబడి పెరుగుతుంది. నేలకు భాస్వరం మరింత ఎక్కువైతే జింక్ వంటి సూక్ష్మ పోషకాల లభ్యత తగ్గిపోతుంది. కావున భుసార పరీక్షద్వార ఆ స్వరం నేలలో ఎంత లభ్యమోతున్నదో తెలుసుకొని అవసరం మేరకు తగినంత మోతాదులో మాత్రమే. వాడాలని చెప్పారు..



## సమాజ సేవకు పీ-4 గొప్ప మార్గం

- గుంటూరు తూర్పులో మెరుగైన ఫలితాలు సాధిస్తాం
- మార్గదర్శకులను మనసుతో ఆహ్వానిస్తున్నాం
- సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్:** సమాజ సేవ చేసే గొప్ప అవకాశం పీ-4 కార్యక్రమం ద్వారా కలుగుతుందని, ఇందులో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం పీ-4 కార్యక్రమంపై సీఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో బంగారు కుటుంబాలను గుర్తించామని తెలిపారు. వీరిని మార్గదర్శకులకు అనుసంధానం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలు పెంచడం ద్వారా వారి ప్రగతికి తోడ్పాటు అందించే అవకాశం పీ-4 వంటి గొప్ప కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పటికే మార్గదర్శకులు తాము సమాజ సేవలో భాగమయ్యేందుకు ముందుకొస్తున్నారని, వారందరినీ మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

# శ్రీ కనక పుట్లమ్మ అమ్మవారి ఆలయంలో సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమం



**దుగ్గిరాల, మేజిన్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పేద కొండూరు గ్రామంలో గల శ్రీ కనక పొట్లమ్మ అమ్మవారి ఆలయం లో శుక్రవారం సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో తొలి శుక్రవారంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గత 29 సంవత్సరాలుగా అమ్మవారి ఆలయంలో సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ముందుగా గణపతి పూజ ,పుణ్య హావాచన ,అమ్మవారి శ్రీ సూక్త విధానంలో కుంకు మార్చనను నిర్వహించారు .ఆలయ అర్చకులు లక్ష్మీపంత వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం భక్తులు మహిళలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గుంటూరులో మెప్మా ఉద్యోగి నిర్వాహకం

**– అసభ్యకర చిత్రాలను వాట్సాప్ గ్రూపులో పోస్ట్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పనిచేసే చోట మహిళా ఉద్యోగుల భద్రత కోసం ప్రభుత్వాలు ఎన్నో చర్యలు చేపడుతున్నాయి. అయినా కూడా అక్కడక్కడా కొన్ని దారుణమైన ఘటనలు వెలుగుచూస్తున్నాయి. అలాంటి ఘటనే గుంటూరు జిల్లాలో చోటుచేసుంది. ఓ మహిళా ఉద్యోగి అశ్లీల చిత్రాలను వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశాడో అధికారి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గుంటూరు జిల్లాలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో (మెప్మా) పనిచేసే వ్యక్తి ఒకరు ఈ దారుణ చర్యకు పాల్పడ్డారు. ఓ మహిళా రిసోర్స్ పర్సన్ అశ్లీల చిత్రాలను.. ఉద్యోగులకు సంబంధించిన వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. గత సోమవారం రాత్రి ఈ ఘటన జరగ్గా.. వాట్సాప్ గ్రూపులో ఈ అశ్లీల చిత్రాలను చూసిన మెప్మా సిబ్బంది షాక్ తిన్నారు. వెంటనే ఈ విషయాన్ని సిబ్బంది ఉన్నతాధికారులకు తెలియజేశారు. అలాగే మెప్మా ఎండీ తేజ్ భరత్‌కు కూడా ఫిర్యాదు చేశారు. దీంతో ఆ అధికారి తీరుపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. వెంటనే విచారణ జరిపించారు. అనంతరం వేరే ప్రాంతానికి బదిలీ చేశారు. అయితే బదిలీ అయిన ప్రాంతంలో ఆ అధికారి ఇంకా విధుల్లో చేరకపోవటంతో ఉద్యోగులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సదరు అధికారి గతంలోనూ ఇలాగే వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారని.. అయితే మళ్లీ తిరిగి గుంటూరులోనే పోస్టింగ్ వేయించుకున్నారని చెప్తున్నారు. ఈసారి కూడా అలాగే తిరిగి గుంటూరుకు రాకుండా చూడాలని.. అలాగే కఠిన చర్యలు తీసుకోవాలని మెప్మాలోని మహిళా ఉద్యోగులు కోరుతున్నారు.

**మహిళా ఉద్యోగుల భద్రత కోసం ఐసీసీ..**

మరోవైపు పని ప్రదేశాలల్లో మహిళా ఉద్యోగుల భద్రత కోసం గుంటూరు జిల్లాలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలను (ఐసీసీ) ఏర్పాటు చేస్తున్నారు. పనిచేసే చోట ఉద్యోగులను ఇబ్బంది పెట్టినా.. లైంగికంగా వేధించిన చట్ట ప్రకారం శిక్షించేలా ఈ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు పనిచేస్తాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు మొదటగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత ప్రైవేట్ రంగానికి కూడా విస్తరించే ఆలోచనలో గుంటూరు జిల్లా అధికారులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం ప్రకారం.. పదిమందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థలలో ఐసీసీలు తప్పనిసరి. అవి ప్రభుత్వ కార్యాలయాలైనా, ప్రైవేట్ సంస్థలైనా సరే. అందులో ఒక్క మహిళా ఉద్యోగి ఉన్నా కూడా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు తప్పనిసరి. అయితే ఈ నిబంధనలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే తొలుత ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ నిర్ణయించారు.

# సిమ్స్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ సైన్ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం

**గుంటూరు, రూరల్ మేజర్, న్యూస్ :** సిమ్స్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ మరియు ఐఐటి బాంబే – సొసైటీ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంట్రెప్రెన్యూర్షిప్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం కుదిరింది దీనికి సంబంధించి అవగాహన దస్త్రంపై సిమ్స్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సెక్రటరీ డాక్టర్ బి . శివ శిరీష మరియు సైన్ సీఈవో పాజీ వర్గీస్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. శివ శిరీష మాట్లాడుతూ ప్రఖ్యాతి గాంచిన ఐఐటి బాంబే బి సైన్ తో అవగాహన ఒప్పందం కుదరటం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా తమ సిమ్స్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్తం అని అన్నారు. తమ విద్యార్థులు ఐఐటి బాంబే కి వెళ్లి అక్కడ ఉన్నటువంటి రకరకాల హెల్త్ కేర్ స్టార్ట్ ఆఫ్ కంపెనీలతో కలసి పని చేస్తూ,రకరకాల అంశాలపై శిక్షణ పొందుతూ పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే దీని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థుల మదిలో స్పురించిన ఒక ఆలోచనని స్టార్టప్ కంపెనీలతో మేధో మథనం చేసి సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మానసికమైన మరియు శారీరకమైన అనుకూలతలు ఉన్న రోగులకు లేటెస్ట్ టెక్నాలజీ ఉపయోగించి రీహాబిలిటేషన్ థెరపీ చేసే విధంగా పరిశోధనలు జరుగుతాయని చెప్పారు. ఈ అవగాహన ఒప్పందానికి సిమ్స్ కాలేజీ ఆఫ ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ డాక్టర్ క్రిస్టీ కిరణ్ మరియు సైన్ అసిస్టెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రణీత కోఆర్డినేటర్స్ గా ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకొని భవిషత్తు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు, భవిష్యత్తులో సిమ్స్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ కళాశాల మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# వ్యవసాయ శాఖ ఎ ఓ సాధారణ బదిలీల అధికారులకు ఘన సత్కారం

**– సత్కార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ డి ఏ శ్రీకృష్ణ దేవరాయులు**





**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గ మండల పరిధిలోని వ్యవసాయ శాఖ ఏవో సాధారణ బదిలీల అధికారులకు పట్టణ ది ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ మరియు సీడ్స్ దుకాణాల యజమానులు వారి ఆర్ధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ బత్తుల శ్రీకృష్ణ దేవరాయులు మాట్లాడుతూ ఎ ఓ శ్రీనివాసరెడ్డి మండలంలో అతను చేసిన ఉద్యోగ బాధ్యులు ఎలకట్ట లేనివి అని శ్రీనివాసరెడ్డి కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ బత్తుల శ్రీకృష్ణ దేవరాయులు, పిడుగురాళ్ళ ఎ ఓ మద్దినేని సంధ్యారాణి , దాచేపల్లి ఎం ఎ ఓ , కే వెంకటేష్, మాచవరం ఎం ఎ ఓ రావమ్మా , విత్తనాల డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హని మిరెడ్డి , పుల్లారెడ్డి, ఆదిరెడ్డి, చేకూరి వెంకటరావు, అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక మారీస్ పేటలోని మఠంబజారులో మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు డెంగ్యూ నివారణ మాసోత్సవము, ఫ్రైడే డ్రైడే కార్యక్రమము పురస్కరించుకొని దోమలు వాటి ద్వారా వ్యాపించి వివిధ రకాల వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ నిల కడగా ఉన్న నీటిలో దోమల ఉత్పత్తి ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా,మెదడువాపు, బోదకాలు, వంటి వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని తెలిపారు. ప్రజలు ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వలు లేకుండా చూసుకొనవలెనని కోరారు. ప్రజలు జ్వరము వచ్చిన వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించడం ద్వారా నిర్ధారణ పరీక్షలు చేయడమే కాక ఉచితంగా మందులను కూడా పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్ర మౌళి మాట్లాడుతూ చెక్, క్లీన్, కవర్ విధానం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చునని ప్రజలు సొంత వైద్యము కూడదని సూచించారు. పట్టణంలోని ఆరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్ ఈ పరీక్షలను ఉచితంగా చేయడమే కాక మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగిశెట్టి నగరాజ కుమారి, కె. భవ్య, ఎం. వైష్ణవి, షేక్ షాహినా, మలేరియా సిబ్బంది షేక్ నవీద్, సంకాశరత్ బాబు హెల్త్ సెక్రటరీస్ వాణి,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# చకచకా రహదారుల మరమ్మతులు

**– మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రంగంలోకి ఎంటీఎంసీ బృందాలు**

**– హర్షం వ్యక్తం చేస్తోన్న ప్రజలు**





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఒకపక్క జోరున వర్షం కురుస్తున్నా... రహదారుల గుంతల పూడ్చివేతకు ఎంటీఎంసీ బృందాలు రంగంలోకి దిగారు. ఎడతెరిపి లేని వర్షాలతో అధ్వానంగా మారిన కార్పోరేషన్ పరిధిలోని పలు రహదారుల మరమ్మతులు చకచకా చేపట్టారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధికి చెందిన పలు ప్రాంతాల ప్రజలు రహదారుల గుంతల కారణంగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, తమ సమస్యను పరిష్కరించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన రహదారులకు మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుకుండా చూడాలని నగర పాలక సంస్థ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నగరపాలక సంస్థ అధికారులు కార్పొరేషన్ పరిధిలోని పలు రహదారుల మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నులకపేట 13వ వార్డు చైతన్య తపోవనం వెనుక వీధి, యర్రబాలెం డిలైట్ డాబా హొటల్ సమీపంలోని రహదారి, చిన కాకాని ఎన్. ఆర్. ఐ ఆసుపత్రి వెనుక రహదారులకు శుక్రవారం నగర పాలక సంస్థ అధికారులు గుంతలు పూడ్చి మరమ్మత్తులు పూర్తి చేశారు. రహదారుల మరమ్మతులు చేయించి రాకపోకల ఇబ్బందులు తీర్చిన మంత్రి నారా లోకేష్ కు, నగర పాలకు సంస్థ అధికారులకు ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు, వాహన దారులు కృతజ్ఞతలు తెలిపారు.

# పెన్షనర్లకు హాని కలిగించే వ్యాలీడేషన్ చట్టాన్ని రద్దు చేయాలి




**– కేంద్రప్రభుత్వ పెన్షనర్ల ఉద్యమ బాట**

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:** తమ డిమాండ్ల సాధనకు కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఉద్యమ బాట పట్టారు. ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్, గుంటూరు శాఖ ఆధ్యర్యంలో గుంటూరు లక్ష్మీపురం మదర్ థెరిస్సా విగ్రహం వద్ద శుక్రవారం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్నీ శాఖలకు చెందిన విశ్రాంత ఉద్యోగులు ' మానవ హారం ' నిర్వహించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పెన్షన్ రూల్స్ సవరణ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ..ప్రభుత్వానికి విరుద్ధంగా పెన్షనర్లు పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎఫ్ఆర్డిఎ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేసారు.

ఈ సందర్భంగా సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ నాగేశ్వరరావు, బి.రామారావు లు (పోస్టల్) మాట్లాడుతూ.. పెన్షనర్లకు హాని కలిగించే వ్యాలీ డేషన్ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల కు పి. ఆర్. సి, డి. ఎ లు వర్తించకుండా చేసే ఈ చట్టాన్ని పెన్షనర్లందరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గుంటూరు సంఘం ప్రధాన కార్యదర్శి వై. బాబురావు (బిఎస్ఎన్ఎల్) మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పిఎఫ్ఆర్డిఎ బిల్లు పెన్షనర్లకు ఉరితాడు లాంటిదని ఆందోళన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు పూర్తి వ్యతిరేకంగా వుందన్నారు. సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు టి. వివేకానంద, గద్దె తిలక్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లు దేశ వ్యాప్తంగా జూలై,25 నుండి అక్టోబర్ 11 వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. దేశ వ్యాప్త పోరాటం చేయకపోతే పెన్షనర్లు తమ ప్రయోజనాలు సంపూర్ణంగా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ల సంఘం కన్వినర్లు డి. సుబ్బారావు, పి. సాంబశివరావు మాట్లాడుతూ.. 2026 జనవరి నుంచి 8వ పీఆర్సీ అమలు జరపవలసి వుండగా, ఇంతవరకు వేతన సంఘాన్ని ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే ఫిట్మెంట్ ఇచ్చి అమలు చేయాలని డిమాండ్ చేసారు. బ్యాంక్ పెన్షనర్ల సంఘం నాయకులు కె. హరిబాబు, ఎన్.గణేష్ మాట్లాడుతూ.. పెన్షనర్లకు చట్టబద్ధమైన పెన్షన్ సవరణ ను తిరస్కరించాలనే కేంద్ర ప్రభుత్వ ధృవీకరణ నిబంధన కు వ్యతిరేకంగా పోరాడతామన్నారు. ఎల్.ఐ.సి పెన్షనర్ల సంఘం నేతలు ఎం. రాజేశ్వరరావు, సి. హెచ్ అన్నామణి మాట్లాడుతూ..మే 25 న చేసిన చట్టంతో కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఎటువంటి ఆర్థిక ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పెన్షన్ రూల్స్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పెన్షనర్లందరూ పోరాడాలని సూచించారు. నరసరావుపేట పోస్టల్ పెన్షనర్ల సంఘనేత ఎన్. జి. జె. ఘోష్ మాట్లాడుతూ.. పెన్షనర్లు వ్యతిరేకించే విధానాన్ని కేంద్రం అమలు జరిపితే, అదే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తాయన్నారు. రాష్ట్ర పెన్షనర్ల సంఘాలు కూడా పోరాడవలసిన సమయం ఇదేనన్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రంగనాథ్ మాట్లాడుతూ ..నూతన పెన్షన్ చట్టాన్ని తిప్పి కొట్టటానికి అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పెన్షనర్లు చేయి చేయి కలిపి, మానవ హారం కార్యక్రమం నిర్వహించారు. తొలుత పెన్షనర్లు ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శనలో కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన రెండు వందల మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాల మేరకు అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపిన బొల్లాపల్లి ఎమ్మార్వో



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఆర్ అండ్ బి స్థలాన్ని ఆక్రమించి అక్రమ కట్నాలు కట్టిన వారి పైన ఎమ్మార్వో సుధాకర్ ఉక్కు పాదం మోపారు వివరాల్లోకెళితే అదే గ్రామంలో నివసిస్తున్న రైతు తన పొలంలోకి వెళ్లడానికి రోడ్డు ఇవ్వమని అక్రమగా కట్టుకున్న వారిని అడగగా వాళ్ళు ఇవ్వము పో అంటూ అతనిని దుర్భాష లాడారు అతని పొలానికి పోనివ్వకుండా పొలంలో మీరు ఎలాంటి పంట వేసినా అది మీకు చేరనివ్వమని అతని బెదిరించి ఆరు సంవత్సరాలుగా అతని పొలంలోకి వెళ్ళనివ్వకుండా పంట వేసుకొని ఇవ్వకుండా పొలం బీడు పెట్టారని కన్నీటి పర్వమైన రైతు దాని నిమిత్తం అతను ఐటి మినిస్టర్ అయినటువంటి నారా లోకేష్ ను కలవగా దీనిపై స్పందించిన ఐటీ మినిస్టర్ దీనిమీద ఎంక్వయిరీ వేయించి దీనికి సంబంధించిన విషయము క్లియర్ చేయాలని అధికారులు ఆదేశించగా రంగంలోకి దిగిన రెవిన్యూ అధికారులు ఆర్ అండ్ బి వాళ్ళు అందు రెవెన్యూ వాళ్లు సర్వే చేసి అది ఆర్ అండ్ బి ల్యాండ్ అని చెప్పేసి సర్వే రిపోర్ట్ ఎమ్మార్వోకి ఇవ్వగా ఎమ్మార్వో ఆ ల్యాండ్ ని పరిశీలిస్తున్న సమయంలో అక్రమంగా కట్టడాలు జరిపిన వాళ్ళు కోర్టును ఆశ్రయించారు ఆ కోర్టులో వాళ్లకు ఎదురుదెబ్బ తగలగా అక్కడితోటి ఆగకుండా ఆ రైతుని పలు రకాలుగా ఇబ్బంది పెడుతున్న వైనంలో రైతు హైకోర్టు నాశ్రయించారు హైకోర్టు ఉత్తర్వుల మేరకు అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను అక్రమ కట్టడాలను తీసివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది దీని నిమిత్తం అక్రమదారులకు బొల్లాపల్లి ఎమ్మార్వో పలుదపాలుగా నోటీసులు ఇచ్చిన హెచ్చరించిన వాళ్ళు ఖాళీ చేయకుండా వాటిలోనే ఉంటూ ఉన్నారని వారిని ఎన్ని విధాలుగా చెప్పినా ఖాళీ చేయకుండా దాంట్లోనే ఉండటంతో హైకోర్టు ఆదేశాల మేరకు ఎమ్మార్వో దానిని తొలగించడం జరిగింది ఊరు వారు స్పందన గ్రామంలో ఇలా అక్రమ కట్టడాలు రోడ్లు నానించి కట్టడం వల్ల రోడ్లు మీద వర్షపు నీరు ఆగి చాలా ఇబ్బందులు పడుతున్నామని ఇలా రోడ్ల మీదకు ఉండటంతో రోడ్డు మీద బస్సు వస్తే ఎదురుగా బండి వెళ్లడానికి కూడా పక్కన ఆపుకోవలసి వస్తుందని ఇలా అక్రమ కష్టాల వల్ల గతంలో ఇక్కడ చానా యాక్సిడెంట్లు జరిగాయని ప్రజలు చెబుతున్నారు.

# అండగా నిలిచి రాష్ట్రాభివృద్ధికి సహకరించండి : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు అనుభవం.. అవగాహనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న గట్టి నమ్మకంతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నారని, ఒకే ప్రభుత్వం.. ఒకే నాయకుడు అధికారంలో ఉంటే ప్రజలు ఆర్థికంగా బలపడటంతో పాటు.. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ఆయన నాదెండ్ల మండలం సాతులూరు, చందవరం గ్రామాల్లో పర్యటించారు. జోరువర్షంలోనూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాటి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రజల సమస్యలు పరిష్కరించి.. వారికి మేలుచేయాలని చంద్రబాబు తపన పడుతుంటే.. జగన్ తన అవినీతి మీడియాలో ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్కఛాన్స్ అని నమ్మి జగన్ ను గెలిపించినందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అమరావతి.. పోలవరం నిర్మాణాలు, రాష్ట్రాభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గమనించి, తమ బిడ్డల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. చంద్రబాబు కష్టాన్ని గుర్తించి, అభివృద్ధి కోసం ఆయన పడుతున్న ఆరాటాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఒక్క సాతులూరులోనే నెలకు రూ. 47లక్షల పింఛన్లు ప్రభుత్వం పంపిణీ చేస్తోందని ప్రత్తిపాటి వివరించారు. రూ. 1000 పింఛన్ పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందన్నారు. చంద్రబాబు ఒకేసారి వెయ్యి పెంచి, పింఛన్ల సొమ్ము మొత్తం ఒకేసారి అందించారన్నారు. తల్లికి వందనం సాయం తన నలుగురు బిడ్డలకు ఇచ్చారని ఒక తల్లి చెప్పిందని, ఆమె కళ్లల్లో సంతోషం చూశాక చాలా ఆనందం కలిగిందన్నారు. త్వరలోనే అన్నదాతా సుఖీభవ కింద రైతులకు రూ. 20వేల ఆర్థిక సాయం అందనుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రానుందని, తర్వాత నిరుద్యోగ భృతి అందివ్వడంతో ప్రభుత్వ హామీలు అన్ని అమలయినట్టేనన్నారు. ఆడబిడ్డ నిధి హామీని కూడా ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని.. ఆర్థిక సమస్యల వల్ల పీ-4 ద్వారా అమలుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, గట్టినేని రమేష్, ఇనగంటి జగదీష్, వెంకటరామిరెడ్డి, భాస్కరరెడ్డి, కొండా రెడ్డి, ప్రకాశం, శోభారాణి, నర్నే కోటయ్యస్వామి, జంపని వసంతరావు, నార్నె శ్రీనివాసరావు, కమ్మ శ్రీనివాసరావు, ఐనవోలు రాధ, బయ్యన శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

# నరసరావుపేటలో మానవత్వం పరిమళించింది

**– అనాథలైన ఇద్దరు పిల్లలను ఎమ్మెల్యే చదలవాడ హక్కున చేర్చుకున్నారు**
**– మాకు ఎవరు దిక్కు అని ఎమ్మెల్యేని ప్రశ్నించిన పిల్లాడిని తన కారులో ఎక్కించుకుని తన ఇంటికి తీసుకెళ్లారు**



**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :**
నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో, సిబిఐటి స్కూల్ సమీపంలో జరిగిన ఒక హృదయ విదారక సంఘటన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు యొక్క మానవత్వాన్ని, నాయకత్వ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. తల్లిదండ్రులను, నానమ్మను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఇద్దరు పిల్లలను దత్తత తీసుకుని ఎమ్మెల్యే చదలవాడా అరవింద్ బాబు మార్గదర్శకుడయ్యారు. ఈ సంఘటన, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన P 4 బంగారు కుటుంబం పథకం యొక్క ఆశయాలను అక్షరాలా సాకారం చేసింది.

**ఒక దుర్ఘటన నేపథ్యం :**
నరసరావుపేటలోని ప్రకాష్ నగర్‌లో నివసించే మేదరమెట్ల వెంకట్రావు, లక్ష్మి దంపతులు తమ జీవితంలో విషాదాన్ని ఎదుర్కొన్నారు. లక్ష్మి 12 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించగా, వెంకట్రావు 2025 జనవరి 8న ఆరోగ్య సమస్యలతో కన్నుమూశారు. వీరి ఇద్దరు పిల్లలు పెదకూతురు శ్రీ వైష్ణవి, కుమారుడు వెంకట శివరాయితల్లిదండ్రులను కోల్పోయి నానమ్మ వెంకాయమ్మ సంరక్షణలో ఉన్నారు. అయితే వృద్ధాప్యం కారణంగా వెంకాయమ్మ కూడా గురువారం మరణించారు. ఈ దుర్ఘటనతో శ్రీ వైష్ణవి, వెంకట శివరాం ఎవరి ఆసరా లేని అనాథలుగా మిగిలిపోయారు. 12 సంవత్సరాల వెంకట శివరాం, 15 సంవత్సరాల వయస్సు కలిగిన తన అక్క శ్రీ వైష్ణవిని తీసుకుని, ఏ దిక్కూ తోచక, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు దగ్గరకు చేరుకున్నాడు. ఆ క్షణంలో బాలుడు "మాకు ఎవరు దిక్కు?" అని ఆవేదనతో ప్రశ్నించాడు. ఈ పిల్లల దీనస్థితిని చూసిన ఎమ్మెల్యే హృదయం కరిగిపోయింది. పర్యటనలో ఉన్న డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, ఈ బాలుడి ఆవేదనను చూసి, వెంటనే అతన్ని హత్తుకుని, "నీకేం భయం లేదు, నీకూ నీ సోదరికి నేనున్నాను" అని భరోసా ఇచ్చారు. ఆ ఇద్దరు పిల్లలను తన కారులో ఎక్కించుకుని, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అంతటితో ఆగకుండా, వారిని తన ఇంటికి తీసుకెళ్లి, తన భార్యతో, "శ్రీ వైష్ణవి, వెంకట శివరాం మన సొంత పిల్లలతో సమానం" అని చెప్పి, వారిని దత్తత తీసుకున్నారు. ఈ చర్య, కేవలం ఒక నాయకుడి సానుభూతి మాత్రమే కాక, సమాజంలో మార్పు తీసుకురాగల నిజమైన నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది.

**పి-4 బంగారు కుటుంబం ఆశయాల సాకారం :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి 4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్) బంగారు కుటుంబం పథకం యొక్క ఆశయాలను అక్షరాలా సాకారం చేసింది. 2025 మార్చిలో ప్రారంభమైన ఈ పథకం, సమాజంలో ఆర్థిక అసమానతలను తగ్గించి, సంపన్న వ్యక్తులు (మార్గదర్శకులు) పేద కుటుంబాలను (బంగారు కుటుంబాలు) ఆదుకోవాలనే లక్ష్యంతో రూపొందించబడింది. విద్య, ఆరోగ్యం, ఆర్థిక సహాయం ద్వారా పేద కుటుంబాలను స్వావలంబన వైపు నడిపించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం. డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, ఈ పథకం యొక్క ఆశయాలను నరసరావుపేటలో చురుకుగా అమలు చేస్తున్నారు. జూలై 17, 2025న నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో జరిగిన పి 4 సమావేశంలో, ఆయన సంపన్న వర్గాలను పేద కుటుంబాలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో, శ్రీ వైష్ణవి, వెంకట శివరాంలను దత్తత తీసుకోవడం ద్వారా, ఆయన పి 4 పథకం యొక్క లక్ష్యాలను ఆచరణలో చూపించారు. "నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శకులు" అనే పథకం నినాదాన్ని ఆయన ఈ చర్య ద్వారా సాకారం చేశారు. ఈ చర్య, పి -4 బంగారు కుటుంబం పథకం యొక్క ఆశయాలను సాకారం చేయడమే కాక, సమాజంలో మానవత్వం, సామాజిక బాధ్యతలను చాటి చెప్పే ఒక అద్భుత ఉదాహరణగా నిలిచింది. ఈ సంఘటన, ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన వైపు ఒక గొప్ప అడుగుగా చరిత్రలో నిలిచిపోతుంది.

# అయోధ్యస్వామి ఆరాధన మహోత్సవం

**– భక్తులకు అన్నదానం**





**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో అవధూత అయోధ్యస్వామి 20వ ఆరాధన మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజతో ప్రారంభించి అయోధ్యస్వామి ఉత్సవ గ్రహానికి పంచామృత అభిషేకాలు రుద్రాభిషేకాలు అయోధ్య స్వామికి ప్రత్యేక అలంకరణ భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున 75 తాళ్లూరు గ్రామ పురవీధుల్లో మంగళవాద్యాలతో నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మ గురువులచే అయోధ్య స్వామి జీవిత చరిత్ర సత్సంగం సంస్కృతి కార్యక్రమాలు కోలాటం భజన వలి అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తుల పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. 75 తాళ్లూరు జిల్లా పరిషత్ హైస్కూలు ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు సేవలందించారు. అయోధ్య స్వామి ఆశ్రమం నిర్వాహకులచే ప్రశంసా పత్రాలు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రమాణస్వీకారం మహోత్సవానికి ప్రతిపాటికి ఆహ్వానం



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఈనెల 28వ తేదీన శావల్యపురం సొసైటీ ప్రెసిడెంట్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న గడిపూడి విశ్వనాథం చిలుకూరుపేట ఎమ్మెల్యే ,మాజీ మంత్రి, పత్తిపాటి పుల్లారావు ఆహ్వానించేందుకు వెళ్ళగా, నూతనంగా నియ మితులైన విశ్వనాథం ను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపిన ఆయన ప్రమాణ స్వీకారం మహోత్సవానికి తప్పనిసరిగా వస్తానని హామీ ఇచ్చారని ఆహ్వానితులు తెలిపారు. ఆహ్వానించిన వారిలో గోనుగుంట్ల హనుమంతరావు ,గద్దె వీర మస్తాన్రావు ,యార్లగడ్డ లెనిన్ కుమార్, బోడిపూడి నాగేశ్వరావులు ఉన్నారు.

# హరిహర వీరమల్లు విజయంపై విషం కక్కుతున్న వైసీపీ




**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన "హరిహర వీరమల్లు" సినిమా రిలీజ్‌తోనే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించి, ప్రేక్షకుల మన్ననలు పొందుతుంటే కొంతమంది వైసీపీ నాయకులు సినిమాపై, పవన్‌కళ్యాణ్‌పై విషయం కక్కుతున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా 3వేశంలో బాలాజి మాట్లాడుతూ సినిమా అద్భుతంగా ఉందని అభిమానులు, సగటు ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తుంటే ఇందుకు భిన్నంగా సోషల్ మీడియాతో కొంతమంది చేస్తున్న ప్రచారాన్ని జనసైనికులు తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగిపడవని, వైసీపీ శాపనార్థాలు పెట్టినంత మాత్రాన్న హరిహర వీరమల్లు కు ప్రేక్షకాదరణ తగ్గదని తేల్చి చెప్పారు.

# మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా కొత్తగా ఎన్నికైన పిల్లి కోటికి అభినందనలు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పిల్లి కోటి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం టీడీపీకి చెందిన ఎస్సీ నాయకులు పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, టీడీపీలో కష్టపడే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని పిల్లి కోటికి లభించిన ఈ అవకాశం నిరూపిస్తోందని అన్నారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవి పొందడం బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన టీడీపీకి ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. పిల్లి కోటి చిలకలూరిపేట పట్టణంలో సీబీఎన్ ఆర్మీగా, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులుగా సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి అని నాయకులు కొనియాడారు. టీడీపీలో అనేక ఒడిదుడుకులు ఎదురైనా, వాటిని అధిగమించి అందరి ఆశీస్సులు పొందుతూ ముందుకు సాగే యువ నాయకుడని ప్రశంసించారు. భవిష్యత్తులో పిల్లి కోటి ఉన్నత స్థాయి పదవులకు చేరుకోవాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# నేడు వినుకొండలో మంత్రి సవిత పర్యటన



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, వినుకొండ నియోజక వర్గంలో నేడు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత పర్యటించనున్నారు. విజయవాడ నుంచి రోడ్డు మార్గంలో శనివారం ఉదయం 10.30 గంటలకు వినుకొండకు మంత్రి సవిత చేరుకోనున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులతో కలిసి వినుకొండలోని రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అనంతరం నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామంలో జరిగే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ తో కలిసి పాల్గొంటారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రజలను చైతన్యపరచనున్నారు. నూజెండ్ల మండల పీఏసీఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సంలో కూడా మంత్రి సవిత పాల్గొననున్నారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు విజయవాడకు మంత్రి సవిత తిరుగుపయనమవుతారని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి కార్యాలయం తెలిపింది.

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**– రూ. 500 జరిమానా**

**– గురజాల 10వ అదనపు కోర్టు జడ్జి పి. శరత్ బాబు తీర్పు**

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ల పట్టణంలోని గాంధీ నగర్ లో గత ఏడాది ఒక వ్యక్తిపై దాడిచేసి, హత్య చేసిన కేసుకు సంబంధించి ముద్దాయికు పలు సెక్షన్ల క్రింద జీవిత ఖైదు 10 సంవత్సరాలతో పాటు రూ. 500 జరిమానాను గురజాల 10వ అదనపు కోర్టు జడ్జి పి. శరత్ బాబు శుక్రవారం తీర్పు ఇచ్చారు. నిందితునికి జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అభినందించారు. "ట్రైల్ కేసుల ప్రత్యేక పర్యవేక్షణ" సత్ఫలితాలిస్తున్నదని ఎస్పీ తెలిపారు.

**పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం..**

పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన ముచ్చు చిట్టెమ్మ దంపతులకు సంతానం లేకపోవడంతో ఆమె రెండవ పెద్ద మరిది కుమారుడు అయిన అంబేద్కర్ ను చిన్ననాటి నుండి మృతుడు యోహాన్ పెంచాడు. అయితే ముద్దాయి అంబేద్కర్ చెడు అలవాట్లకు బానిసైయ్యాడు. ఇతను హైదరాబాదులో నివసిస్తూ నేరాలకు గతంలో కూడా ఇలాగే పాల్పడి రిమాండ్ కు కూడా వెళ్లినట్లు పేర్కొన్నారు. యోహాన్ కు సొంతంగా నేలభాగం, మొదటి అంతస్తు, పెంట్ హౌస్ తో కూడిన ఇల్లు ఉండగా ఆ ఆస్తి కోసం అంబేద్కర్ తరచూ వేధింపులకు పాల్పడడంతో ఇంటి పై భాగంలో రెండు పోర్షన్లు అంబేద్కర్ కు ఇచ్చి అతని భార్య సుమలత పేరిట నమోదు చేయబడిన డీడ్ కూడా రిజిస్టర్ చేశారు. అయినా ముద్దాయికి తృప్తి కలుగక మొత్తం ఆస్తిని ఆక్రమించాలనే దురుద్దేశంతో ముద్దాయి అంబేద్కర్ ముందుగా పన్నిన కుట్ర ప్రకారం ముచ్చు యోహాన్ ఇంటి నుండి బయటకు వెళ్తున్న సమయంలో కత్తితో దాడి చేయగా అక్కడికక్కడే మరణించాడు. అడ్డు వెళ్లిన వ్యక్తిని కూడా గాయపరచగా అప్పటి పిడుగురాళ్ల టౌన్ సిఐ

పి. వి ఆంజనేయులు కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. సదరు కేసుకు సంబందించి 10వ (అదనపు జడ్జి) కోర్టు, గురజాల జడ్జి పి. శరత్ బాబు ముద్దాయికు జీవిత ఖైదు తో పాటు రూ. 500 జరిమాన విధిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

# ముస్లింల మనోభావాలను గాయపరిచే విధంగాహరిహర వీరామల్లు



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ముస్లింల మనోభావాలను గాయపరచిందని ఈ చిత్రం ముస్లింలను కించపరచటానికి తీసినట్లు ఉందని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి అన్నారు. పూర్తిగా అవాస్తవాలతో కల్పనలతో ఈ చిత్రాన్ని తీయడమే కాక చారిత్రక కథాంశంతో ఈ చిత్రాన్ని నిర్మించామని నిర్మాత దర్శకుడు కథానాయకుడు పెద్ద ఎత్తున ప్రచారం చేయటం విచారకరమని ఖాజావలి అన్నారు. వాస్తవంగా చరిత్రలో హరిహర వీరమల్లుకి ఔరంగజేబుకి ఎటువంటి సంబంధం లేదని అన్ని తెలిసినప్పటికీ కావాలని ఉద్దేశపూర్వకంగా హిందువులను రెచ్చగొట్టాలని ఇటువంటి చిత్రం నిర్మించడం పైగా ముస్లింలను కించపరిచే విధంగా నిర్మించటం సరైన పద్ధతి కాదని ఖాజావలిఅన్నారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ మతసమైక్యతను కాపాడే విధంగా మాట్లాడాలని కేవలం మైనార్టీలను కించపరుస్తూ సనాతన ధర్మం అని మాట్లాడటం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఎవరి మతాన్ని వారు గౌరవించడం ఆ మతాన్ని సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు అయినా చేయటం తప్పు కాదని ఆ పేరు మీద ఇతర మతాలను కించపరచటం ఇందులోకి లాగటం సరి కాదని ఆయన అన్నారు. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి తాను నటించే పాత్ర గురించి పూర్తిగా తెలుసుకొని నటించాలని ఆ పాత్ర వలన ఇతరుల మనోభావాలు దెబ్బతింటాయేమో అని ఆలోచించాలని అలా కాకుండా పవన్ కళ్యాణ్ ఈ పాత్రలో నటించడమే కాకుండా దీనికి చారిత్రిక నేపథ్యం జోడించటం బాధాకరమని ఖాజావలి అన్నారు. ఒకవేళ ఇటువంటి కల్పిత పాత్రలు వేసేటప్పుడు సినిమా కేవలం కల్పితమని అని ప్రచారం చేయాలని ఆ విధంగా కాకుండా వాస్తవంగా ఇది జరిగినదే అని ప్రచారం చేయటం ఉద్దేశపూర్వకంగా ముస్లింలను కించపరచటానికి యత్నించటమేనని ఖాజావలి అన్నారు. ఇప్పటికైనా చిత్ర నిర్మాత దర్శకుడు కదా నాయకుడు ఈ సినిమా కేవలం కల్పితమేనని మీడియాలో ప్రకటనలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లింలను ప్రతి నాయకులూగా చూపటం ఫ్యాషన్ అయిందని ఈ విధానాన్ని మానుకోవాలని ఆయన హితవుపలికా రు. ఇటీవల వచ్చిన కన్నప్ప సినిమాలో బ్రాహ్మణులను కించపరిచే విధంగా ఉన్న పదాలను సెన్సార్ బోర్డు తొలగించిందని మరి ఇటువంటి చిత్రాల విషయంలో ఎందుకు మె తక వైఖరి అవలంబిస్తుందో అర్థం కావటం లేదని ఆయన అన్నారు. ఏదేమైనాప్పటికీ పవన్ కళ్యాణ్ గారు ముస్లింల మనోభావాలను గాయపరిచారని దీనికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ కి ఉందని ఆయన అన్నారు.

# కూటమి పాలనలో ప్రజలందరూ హాయిగా జీవనం సాగిస్తున్నారు



**నరసరావు పేట మేజర్ న్యూస్ :** నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శుక్రవారం పట్టణంలోని రెండు, మూడు, ఐదు వార్డుల్లో నిర్వహించిన ప-4 కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ప్రభుత్వం ప్రజలపై నిర్బంధ పాలనను కొనసాగించిందని విమర్శించారు. వైసీపీ హయాంలో ప్రతిపక్ష సభ్యులపై గంజాయి వంటి తప్పుడు కేసులు బనాయించి, ప్రజలు తమ ఇళ్లలో కూడా ప్రశాంతంగా జీవించలేని పరిస్థితిని సృష్టించారని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అందరూ హాయిగా, ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాజకీయ భేదాలను పక్కనపెట్టి అందరి కోసం పనిచేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న "సూపర్ సిక్స్" సంక్షేమ పథకాల గురించి వివరంగా మాట్లాడారు. ఈ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఎలా దోహదపడుతున్నాయో వివరించారు. ముఖ్యంగా పెన్షన్ల పెంపుదల గురించి ప్రస్తావిస్తూ, ఈ నిర్ణయం వృద్ధులు, వితంతువులు, వికలాంగుల జీవితాల్లో తెచ్చిన సానుకూల మార్పులను హైలైట్ చేశారు. అదే విధంగా, "తల్లికి వందనం" పథకం గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ పథకం మహిళల సాధికారతకు ఎలా దోహదపడుతోందో వివరించారు. ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక గౌరవం లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. వృద్ధాప్య పెన్షన్లను రూ. 3,000 నుంచి రూ. 4,000కి పెంచారు, అంటే నెలకు అదనంగా రూ. 1,000 లబ్ధిదారులకు అందుతుంది. అలాగే, వికలాంగ పెన్షన్లను రూ. 3,000 నుంచి రూ. 6,000కి పెంచారు, అంటే నెలకు అదనంగా రూ. 3,000 లభిస్తుంది. అలాగే ఇతర పెరిగిన పెన్షన్ ల గురించి వివరించారు. ఈ అదనపు ఆర్థిక సహాయం పంపిణీ అవుతోంది. ఈ మొత్తం స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, లబ్ధిదారుల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తోందని అన్నారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం పారదర్శకత, సమర్థతతో పాలన సాగిస్తోందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి అందేలా చూడడం ప్రభుత్వ ప్రాధాన్యతలుగా ఉన్నాయని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, వారి జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గం పురోగతి సాధించడం, ప్రజలు సంతోషకరమైన జీవితం గడపడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, తమ సమస్యలను తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. వాటిని వెంటనే పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ప-4 కార్యక్రమాలకు స్థానిక ప్రజల నుంచి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. ఎమ్మెల్యే చేపడుతున్న కార్యక్రమాలు, కూటమి ప్రభుత్వ సంక్షేమ చర్యలకు వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాలు ఎమ్మెల్యేకు ప్రజలతో మమేకమయ్యే అవకాశాన్ని కల్పించాయి, వారి సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు, వారి శ్రేయస్సు కోసం తన అంకితభావాన్ని పునరుద్ఘాటించే వేదికగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కోటమీ నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణంలో వేలకోట్లు కొల్లగొట్టారు..!

**– దోచుకో..దాచుకో.. పంచుకో అన్నదే జగన్ సిద్ధాంతం..!**

**– చేసిన పాపాలే పిన్నెల్లిని వెంటాడుతున్నాయి..!**

**– రోడ్లు,భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మద్యం కుంభకోణంలో జగన్ రెడ్డి అండ్ కో వేల కోట్లు కొల్లగొట్టారని ఏపీ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మాచర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఏ పాపం తెలియని చంద్రబాబు నాయుడుని అక్రమ కేసుల్లో జైల్లో ఉంచినప్పుడు లేవని నోర్లు.., మద్యం కుంభకోణంలో అడ్డంగా దొరికిన మిధున్ రెడ్డి జైలుకు పోతే.., ఎందుకింత రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి బీసీ ప్రశ్నించారు. దౌర్జన్యకాండకు తెగబడిన జగన్ పార్టీని ప్రజాస్వామ్యం చీకొట్టే 11 అసెంబ్లీ స్థానాలకు దించిన సిగ్గురాలేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు జరుగుతుంటే.., వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే నెలలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ నగదు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. అవినీతి పత్రికను అడ్డం పెట్టుకుని కూటమి ప్రభుత్వంపై కుట్రలు పన్నుతున్నారని.., ఎన్ని నీతి రాతలు రాసినా.., ప్రజలు నమ్మరని ఆయన స్పష్టం చేశారు. లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపి వైపు పారిశ్రామివేత్తలు మొగ్గు చూపుతుంటే జగన్ కళ్లల్లో నిప్పులు పోసుకుంటూ కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చేసిన పాపాలే పిన్నెల్లిని వెంటాడుతున్నాయి..!**

రెండు దశాబ్దాలుగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్ల నియోజకవర్గంలో సాగించిన అరాచక పాలనలో ఎన్నో పాపాలను మూట కట్టుకున్నాడని అవి.. నేడు శాపాలుగా వెంటాడుతున్నాయని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. అధికారం చేతులో ఉంది కదా అని రౌడీ రాజకీయం చేస్తే.., ఎవరైనా చట్టానికి తలవంచాల్సిందేనని పేర్కొన్నారు. దౌర్జన్యాలు,దోపిడిలకు పాల్పడిన పిన్నెల్లి సోదర్లు ఇప్పుడు ఎక్కడ తలదాచుకున్నారో తెలిని పరిస్థితి అని ఎద్దేవా చేశారు.

**రాష్ట్ర అభివృద్ధికి విఘాతకుడు జగన్ రెడ్డి..!**

రాష్ట్ర అభివృద్ధికి విఘాతకుడు జగన్ రెడ్డి అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకే యువజన శ్రామీక రైతు పార్టీ అని ఆ పేరులో ఉన్న మూడు వర్గాల వారిని జగన్ ఘోరంగా మోసం చేశాడని ఆయన విమర్శించారు. అరాచక శక్తులను పరామర్శించేందుకు మాత్రమే బయటకు వచ్చే జగన్ కు జైలు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు ఎంతో దార్శనికతతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక దిగ్గజాలు ముందుకు వస్తుంటే.., ఏపీ బ్రాండ్ దెబ్బతీసేలా కుట్రలు పన్నడం దుర్మార్గమని జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కార్యకర్తలకు వెన్నుదండుగా టీడీపీ – కొమ్మాలపాటి**

కార్యకర్తలకు వెన్నుదండుగా నిలుస్తున్న ఏకైకా పార్టీ తెలుగుదేశం పార్టీ అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ బాబు అన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీకి కట్టబడి ఉంటారు కాబట్టే పింఛన్లను ఒకేసారి రూ. 1000లకు పెంచి మాట నిలబెట్టుకున్నారని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి నీచ రాజకీయాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కుట్రలతో ఎన్ని ఉద్యమాలు చేసినా.., ఆ పార్టీ అధికారంలోకి రాదని విమర్శించారు. ఈ సమావేశం

## మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ ఝూన్సీ రాణి



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలంలోని నకరికల్లు గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (గిరిజన సంక్షేమ శాఖ) రామ్ దాన్ నగర్ కాలనీలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి ఝూన్సీరాణి తదుపరి మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు అందే విధానాన్ని నాణ్యతను పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీ కాశయ్య ,డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్ ,కార్యాలయ సిబ్బంది ప్రసాద్ కరిముల్లా ,ఉపాధ్యాయులు భీకూ నాయక్ ,వెంకటేశ్వర్లు ,సి సి కనకారావు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలు ప్రతి పాఠశాలలో పాటించాలని మండల ప్రత్యేక అధికారి కట్టా శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం మండలంలోని లగడపాడు డి పెప్ ప్రాథమిక పాఠశాల, పెదకూరపాడు లోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆయన మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఉన్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,కాకాని వెంకటరమణ,సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం రావాలి

**– కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి విభాగాధికారి డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్**

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ప్రకృతి మనకందించిన సహజ వనరులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు ప్రజల్లో చైతన్యం రావాలని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి విభాగాధికారి డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ సూచించారు. శుక్రవారం మంగళగిరి మండలంలోని నూతక్కిలో యూనివర్శిటీ సీఎస్ఈ మరియు ఏఐ%డ%డీఎస్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి వనరుల రక్షణపై అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే గాలి, నీరు, భూమి, అడవులు, వన్యప్రాణులు, ఇంధన వనరులు, ఖనిజాలు లో కొన్ని వనరులను దుర్వినియోగం చేస్తే పునరుత్పత్తి చేయలేమని తద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతిని ప్రకృతి వైపరిత్యాలు సంభవించే ప్రమాదం ఉందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి వివరించారు. మొక్కలు నాటటం, నీటిని పున:వినియోగించటం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించటం, పునర్వినియోగశీల ఇంధనాలను వాడటం, గాలి కాలుష్యాన్ని తగ్గించటం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని సీఎస్ఈ మరియు ఏఐ%డ%డీఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎ. సెంథిల్ అథితన్, డాక్టర్ విఎస్ వి. ప్రభాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్ లను యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కే సుబ్బారావు, డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.



## పిఫోర్ సర్వేని సమగ్రంగా చేయాలి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పిఫోర్ సర్వేని సమగ్రంగా త్వరగా పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారి కట్టా శ్రీనివాసరావు కోరారు. మండలంలోని పొడపాడు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు సర్వేని పూర్తి చేయాలన్నారు. ఎండిఓ సోమయాజులు మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి సర్వేలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసర బాద రూపాలక్ష్మి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆగస్టు 7,8 తేదీలలో నరసరావుపేటలో జరగనున్న పల్నాడు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక కొమెరా వీరాస్వామి భవన్ లో శుక్రవారం మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పాటుపడాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసేలా ఉన్నాయన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడే ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ ఆధ్వర్యాన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఎన్నో కార్మిక చట్టాలు సాధించుకోవడం జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు తొత్తుగా మారిందన్నారు. కొత్త పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను ఎరగావేసి లక్షల కోట్ల రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటున్నాయన్నారు. సుభిక్ష పాలన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తోనే సాధ్యమన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సహ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న మహాసభలకు కార్మికులు, అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెంటచింతల, మాచర్ల మండల కార్యదర్శులు కేతావత్ రంగనాయకులు, మిద్దెపోగు బాబురావు, బ్రహ్మాచారి, బత్తిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో పలు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

పట్టణంలోని చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా గురజాల నియోజక వర్గ శాసనసభ్యులు యరపతినేని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ పక్కన నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ ఆఫీసు వద్ద నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు (సిమెంట్ రోడ్డు) శంకుస్థాపన కార్యక్రమం అనంతరం నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ బిల్డింగ్ ,సత్యసాయి బాబా మందిరం, ఎస్.బి.ఐ ఏటిఎం పక్కన, జమున స్కూల్, గుంటూరు బస్ స్టాప్, శ్రీనివాస ఎంటర్ప్రైజెస్ బ్యాక్ సైడ్, మదర్సా ఎదురుగా, రజక కాలనీ, ఎస్.పి కాలనీ, పాటిగుంట్ల మరియు సుందరయ్య కాలనీల నందు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లు(సిమెంట్ రోడ్లు) మరియు సిసి డ్రైన్ల శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం.ఆర్.ఎఫ్ సాయం వేలమంది ప్రాణాలు కాపాడింది : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్న్యూస్ :** అత్యవసర వైద్య చికిత్సలు అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం ఎంతగానో ఉపయోగపడుతోందని, ఇప్పటికే వేలమంది ప్రాణాలు కాపాడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం తన నివాసంలో ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం. ఆర్. ఎఫ్ చెక్కుల్ని ప్రత్తిపాటి లబ్ధిదారులకు, అనారోగ్యబాధితుల కుటుంబసభ్యులకు అందించారు. 43 మంది లబ్ధిదారులకు రూ. 24.13 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందచేసిన ప్రత్తిపాటి లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. చంద్రబాబు ఆపత్కాలంలో సదా ప్రజలవెన్నంటి నిలుస్తున్నారని, అటువంటి నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం నిజంగా మనందరికి వరమనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, నాయకులు తదితలున్నారు.

## కెఎల్ యులో ఎన్ సిసి క్యాడెట్లకు సర్టిఫికెట్ల ప్రధానం



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఎన్.సీ.సీ. 22ఆంధ్రా బెటాలియన్ కు చెందిన క్యాడెట్లకు సి, బి సర్టిఫికెట్లను శుక్రవారం అందజేశారు. వర్శిటీ ప్రాంగణంలో ఎన్ సిసి 22 ఆంధ్రా బెటాలియన్ లెఫ్టినెంట్ వి. మౌనిక అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పలువురు కమాండర్లు పాల్గొని క్యాడెట్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఎన్ సిసి లో పలు రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎన్ సిసి క్యాడెట్లకు అందజేసే సి, బి సర్టిపికేట్లు రక్షణ ధళాలు, పోలీసు విభాగం, సిఆర్ పిఎఫ్ , బిఎస్ ఎఫ్ వంటి పలు ఉద్యోగాలతో పాటు పలు ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలకు ఎన్ సిసి వారు ఇచ్చే సి సర్టిపికేట్ ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ కెఎల్ యు కు చెందిన విద్యార్థులలో మొత్తం 89 మంది సర్టిపికేట్లను పొందారని అన్నారు. వారిలో సి సర్టిపికేట్ 35 మంది సాదించగా, బి సర్టిపికేట్ 54 మంది సాదించారని తెలిపారు. శనివారం నాడు వర్శిటీలో కార్గిల్ విజయ్ దివస్ ఘనంగా జరుపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ జె. మహేష్ కుమార్, సుబేదార్ మేజర్ గురుదీప్ కుమార్, వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విధ్యార్ధి సంక్షేమ విబాగాధిపతి డాక్టర్ కెఆర్. ఎస్. ప్రసాద్, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, లెఫ్టినెంట్ వి. మౌనిక, ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. సుభాకర్ రాజు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీల కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**– జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీలు, ఎస్టీలు ప్రత్యేక పరిష్కార వేదికను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తాం

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి
- కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మహిళలను ఆర్థికముగా ఆదుకొని, వారిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు ఏటి అగ్రహారం శ్రీరామ్ నగర్ లో ఉన్న సచివాలయ బిల్డింగ్ లో ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతుల కేంద్రాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు. . ఈ సందర్భముగా శిక్షణ కేంద్రానికి వచ్చిన మహిళలతో ఎమ్మెల్యే ముచ్చటించి, వారి కుటుంబ ఆర్థిక స్థితిగతుల గురించి ఆరా తీశారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ మరియు ఎన్డీయే కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాత ప్రభుత్వం అని, మహిళా సాధికారత కోసం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. దేశంలోనే తొలిసారి డ్వాక్రా సంఘాలు స్థాపించి, మహిళలకు చంద్రబాబు నాయుడు చేయూతనందించారని, నేడు మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు అవ్వాలనే లక్ష్యంతో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, శిక్షణ అనంతరం వారందరు ఒక్క బృందంలాగా తయారయ్యి, ఒక పరిశ్రమ స్థాపించేలాగా చొరవ తీసుకుంటున్నామని, ఈ శిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగుతుందని, శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సుమారు రూ.6,000 విలువైన కుట్టు మిషన్లు ఉచితంగా ఇవ్వనున్నామని, ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

### పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**ఒకే రోజు రూ.61,51,336 /- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు భరోసా కల్పిస్తుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఒకే రోజు 43 మంది లబ్ధిదారులకు రూ.61,51,336 /- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ, ఖరీదైన వైద్యం పొందే అవకాశం లేని నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటోందని, ఈ సాయం పేదలకు వరంలా మారిందన్నారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ, ఆసరా కోసం పలువురు తమ కార్యాలయానికి వస్తుంటారని, వారికి భరోసానిచ్చేలా ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేయించి, లక్షలాది రూపాయలు మంజూరు చేయిస్తున్నామని, ఇప్పటి వరకు రూ 3,66,74,141 /- సహాయ నిధి చెక్కులు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పేద ప్రజలు సహాయం చేశామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. లబ్ధిదారులు చంద్రబాబు నాయుడుని ప్రజలు తమ ఇంటికి పెద్దకొడుకులాగా భావిస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారుల వివరాలను ఆమె వెల్లడించారు

# జిల్లాలో సారిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిద్దాం

**కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వెల్లడి**

**సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా పరిశ్రమలు ఏర్పాటుకు సింగిల్ డెస్క్ లో వచ్చిన దరఖాస్తులు నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా పరిశ్రమల శాఖల అధికారులు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. సమావేశంలో ఏజెండా అంశాలపై జరిగిన చర్చ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్న గోల్డ్, హ్యాండ్లూమ్ క్లస్టర్ పనులు వేగవంతం చేయాలని, గుంటూరు రూరల్ ఏర్పాటు చేయనున్న ప్లాస్టిక్ క్లస్టర్, తాడికొండలో ఏర్పాటు చేయనున్న మాడ్యులర్ కిచన్ ప్రొడక్ట్స్ క్లస్టర్, దుగ్గిరాలలో టర్మరిక్ క్లస్టర్, గుంటూరు పట్టణంలో, తెనాలి సిల్వర్, ప్రింటింగ్ క్లస్టర్ల ప్రతిపాదనలను వెంటనే పూర్తి చేయాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు అందించిన దరఖాస్తుల్లో ఏపీ క్యాపిటల్ సీటీ జోన్ కు నోటిపై చేసిన సర్వే నెంబర్లును పరిశీలించి అనుమతులకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎస్ఎంఈలకు ప్రత్యేక ప్రోత్సాహకాలకు సంబంధించి తిరస్కరణకు గురైన క్లెయిమ్ లకు సంబంధించిన పరిశ్రమల యాజమాన్యలతో ప్రత్యేకంగా మరోసారి మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ లకు వివిధ




ప్రోత్సాహకాలకు సంబంధించి 10 క్లెయిమ్ లకు రూ.99,07,991 మంజూరు చేస్తు సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆమోదం తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు ఏ జయలక్ష్మి, ఉప సంచాలకులు మధుసూదనరావు, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ మనోరమా, ఏపీఎస్సీసీ సీనియర్ బ్రాంచీ మేనేజరు పి వెంకయ్య, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎంవీ శివకుమార్ రెడ్డి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డీడీ వందనం, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణారెడ్డి, డీఆర్డీఏ పీడీ టీ వీ విజయలక్ష్మి, మెప్మా పీడీ వి విజయలక్ష్మి, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ ఎన్ అల్లూరయ్య, తెనాలి ఆర్డీవో కే శ్రీహరి , ఏపీపీసీబీ ఈఈ ఎండీ నజీమ్ బేగం, ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ రత్నశోభ, ఏపీఐఐసీ జోనల్ మేనేజరు డా.ఎంఎల్ఎన్ రావు, సాంఘిక సంక్షేమశాఖ డీడీ వి.చెన్నయ్య, ఎల్డీఎం ఆర్ మహిపాల్ రెడ్డి,ఫ్యాప్సీయా ప్రతినిధి చాణుక్య, సిక్కీ రీజినల్ హెడ్ పరిమణ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టండి

**పోలీస్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సమన్వయంతో పని చేయండి: అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం**




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన, ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించటానికి పోలీస్ శాఖకు ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ తో కలసి జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల సమన్వయ కమిటీ (ఎన్ – సీ ఓ ఆర్ డీ ) సమావేశం జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసలైన వారికి ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ప్రత్యేకంగా రిహాబిలిటేషన్ సెంటరు ఏర్పాటుకు జీజీహెచ్ వైద్యులు ప్రతిపాదనలు అందించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో, ఇంజనీరింగ్, మెడిసిన్ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేసి వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి, తహశీల్దారుకు అందించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియచేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలపై రూపొందించిన ప్రచార పోస్టర్లు, ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నెంబర్లు విద్యాసంస్థల వద్ద, ఆసుపత్రులు, ఇతర ముఖ్యప్రాంతాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగానికి అవకాశం ఉన్న శివారు ప్రాంతాల్లోని నిరుపయోగంగా శిథిలమైన భవనాలను తొలగించేందుకు మున్సిపల్, పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ శాఖ హాస్టల్స్ లోను సంబంధిత అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేయాలని, నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఎన్-కార్డ్ కార్యక్రమాల నిర్వహణకు కోసం ప్రభుత్వ శాఖలు ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకొని, పోలీస్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహనతో పాటు ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఏప్రిల్ నెల నుంచి మాదక ద్రవ్యాలకు సంబంధించి 15 కేసులు నమోదు చేసి 42 మందిని అరెస్ట్ చేశామని ఐదు వాహనాలు సీజ్ చేశామన్నారు. అదే విధంగా రీపీటెడ్ అఫెండర్స్ గా 96 మందిని గుర్తించామని, నలుగురుపై పీడీ యాక్ట్ క్రింద, 15 మంది పై పీఐటీ ఎన్ డీ పీ ఎస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేశామన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం ద్వారా విద్యాసంస్థలు ఉన్న 108 ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి , విద్యాసంస్థలకు 100 యార్డుల దూరంలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు, వినియోగంపై సీఓటీపీ యాక్ట్ ద్వారా 45 కేసులు నమోదు చేసి అపరాధ రుసుం విధించటం జరిగిందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగంకు అవకాశం ఉన్న 35 సమస్యత్మక ప్రాంతాలను గుర్తించి పోలీస్ శాఖ ద్వారా నిరంతరం నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నషా ముక్త్ భారత్ కార్యక్రమం ద్వారా, ఈగల్ విభాగం ద్వారా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనార్థాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన వారికి కౌన్సిలింగ్ కోసం ప్రత్యేకంగా డీ ఎడిక్షన్ సెంటరు ఏర్పాటుకు, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలో మాదక ద్రవ్యాల వినియోగంపై కలిగే అనార్థాలను తెలియచేసే ప్రచార వీడియోలు నిరంతరం ప్రదర్శించేలా వైద్యారోగ్యశాఖ సహకారం అందించాలన్నారు. విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన ఈగల్ క్లబ్ ల ద్వారా విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలతో పాటు, సంస్థల్లో మాదకద్రవ్యాల వినియోగంపై సమాచారం ఉంటే పోలీస్ శాఖకు తెలియచేసేలా విద్యాశాఖ సహకారం అందించాలన్నారు. మత్తు వచ్చే మందులు డాక్టరు సిఫార్సులు లేకుండా మందుల షాపుల్లో విక్రయాలు జరగకుండా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, అనాధికార విక్రయాలపై పోలీస్ శాఖకు సమాచారం అందించాలన్నారు. రైళ్లలో, ఆర్టీసీ, ప్రైవేటు బస్సులలో మాదకద్రవ్యాలు సరఫరా జరగకుండా ఆర్పీఎఫ్, జీఆర్పీ, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, ఏదైన సమాచారం ఉంటే వెంటనే పోలీస్ శాఖ అధికారులకు తెలియచేయాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగానికి అవకాశం ఉన్న సమస్యత్మక ప్రాంతాల్లో వీధి లైట్లు ఏర్పాటుతో పాటు, శిథిలమైన కట్టడాలు కూల్చివేసేలా మున్సిపల్, పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా విభిన్నప్రతిభావంతుల శాఖ ఇన్చార్జి ఏడీ దుర్గాబాయి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి డా. విజయలక్ష్మి, డీఈఓ రేణుకా, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ సునీత, డీవీఈఓ(ఇంటర్మీడియట్) వెంకటేశ్వరరెడ్డి, ఐసీడీఎస్ పీడీ ప్రసూనా, అసిస్టెంట్ డైరక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ డి లక్ష్మణ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ చెన్నయ్య, డీఆర్డీఏ పీడీ టీ వీ విజయలక్ష్మి, మెప్మా పీడీ వి విజయలక్ష్మి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి అరుణ, ఈగల్ సెల్ ఎస్ఐ సునీల్, స్టేట్ సీఈఓ చంద్రమునీ, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, యూనివర్సిటీలు, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.